తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శనివారం
14 ఫిబ్రవరి 2026
Follow :






### యూజీసీ నూతన ఈక్విటీ నిబంధనలు
# వెంటనే అమలు చేయాలి

సికింద్రాబాద్, ఫిబ్రవరి 13 (జనంసాక్షి): యూజీసీ ఇటీవల తీసుకొచ్చిన నూతన ఈక్విటీ నిబంధనలను అన్ని విద్యాసంస్థల్లో వెంటనే అమలు చేయాలని ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ (ఏఐఓబీసీఎస్ఏ) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల వద్ద నుంచి ఎన్సీసీ గేట్ వరకు పెద్ద ఎత్తున కాగడాల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐఓబీసీఎస్ఏ జాతీయ అధ్యక్షుడు కిరణ్ కుమార్, టీపీసీసీ ఓబీసీ సెల్ కన్వీనర్ కేతూరి వెంకటేష్, ఓబీసీ ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షుడు ఆల్ల రామకృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జాతీయ అధ్యక్షుడు కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. యూజీసీ నూతన ఈక్విటీ నిబంధనలపై సుప్రీం కోర్టు విధించిన స్టేను వెంటనే ఎత్తివేయాలని యూజీసీ, కేంద్ర ప్రభుత్వం సరైన వాదనలు వినిపించాలని డిమాండ్ చేశారు. ఉన్నత విద్యాసంస్థల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులపై జరుగుతున్న కుల వివక్షను అడ్డుకోవడం కోసం తీసుకొచ్చిన నిబంధనలను సుప్రీంకోర్టు అడ్డుకోవడం రాజ్యాంగ విరుద్ధమని మండిపడ్డారు. వెంటనే స్టే ఎత్తివేసి అత్యున్నత న్యాయస్థానం గౌరవాన్ని కాపాడుకోవాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల మధు యాదవ్ మాట్లాడుతూ.. మండల్ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా ఓబీసీలకు రిజర్వేషన్లు అమలు చేస్తున్న సమయంలో అగ్రవర్ణాలు అల్లర్లు సృష్టించినట్టుగానే ఇప్పుడు కూడా ఉద్దేశపూర్వకంగా అల్లర్లు సృష్టించి కోర్టులను తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆరోపించారు. దశాబ్ద కాలంగా ఏఐఓబీసీఎస్ఏ ఓబీసీలకు ఉన్నత విద్యాసంస్థల్లో రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తున్నదని, దానికి అనుకూలంగా యూజీసీ తీసుకొచ్చిన నిబంధనల్లో ఓబీసీలను చేర్చారని తెలిపారు. ఓయూ ప్రెసిడెంట్ అరవింద్ మాట్లాడుతూ.. అనేక మంది విద్యార్థులు కుల వివక్ష ఎదుర్కొని ఆత్మహత్యలు చేసుకున్నప్పటికీ అగ్రవర్ణాలు విద్యాసంస్థల్లో తమ ఆధిపత్య ధోరణిని కొనసాగించడానికే కోర్టు ద్వారా యూజీసీ రెగ్యులేషన్లను అడ్డుకోవాలని చూస్తున్నాయని విమర్శించారు. యూజీసీ నిబంధనలను అన్ని విద్యాసంస్థల్లో వెంటనే అమలు చేసి ఈక్విటీ కమిటీలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, గణేష్ గౌడ్, ప్రశాంత్, సారిక ముదిరాజ్, సూర్య, విజయలక్ష్మీ, శివ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### మున్సిపల్ ఎన్నికల్లో శీనన్న పంతం..
# కాంగ్రెస్‌దే ఆధిక్యం

- 36లో 19 వార్డుల్లో గెలుపు.. బుయ్యని శ్రీనివాస్ రెడ్డి కష్టానికి ఫలితం
- కాంగ్రెస్-బీఆర్ఎస్ మధ్య తీవ్ర పోటీ.. కాంగ్రెస్ అభ్యర్థులకు భుజస్కంధాలు
- రాత్రి పగలు కృషి.. పంతం నెగ్గిన శ్రీనివాస్ రెడ్డి



తాండూరు, ఫిబ్రవరి 13 (జనంసాక్షి): తాండూరు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్యే ప్రధాన పోటీ నెలకొంది. పట్టణంలోని 36 వార్డుల్లో రెండు పార్టీలు బలపరిచిన 36 కౌన్సిలర్ అభ్యర్థులు బరిలో నిలిచారు. అయితే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఆర్‌టీఓఎల్ సీఈవో, కాంగ్రెస్ సీనియర్ నేత బుయ్యని శ్రీనివాస్ రెడ్డి తన భుజస్కంధాలపై 19 మంది అభ్యర్థులను విజయ తీరాల వైపు నడిపించారు. కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులను అధిక స్థానాల్లో గెలిపించుకోవడంలో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి రాత్రి పగలు భేదం లేకుండా శయా శక్తుల కృషి చేశారు. ఆయన అంకితభావం, నిరంతర ప్రయత్నాలకు ఫలితంగా కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందడంతో శ్రీనివాస్ రెడ్డి పంతం నెగ్గిందని చెప్పుకోవచ్చు. కష్టపడితే విజయం సొంతమవుతుందని మరోసారి రుజువైంది. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు 36 వార్డుల్లోనూ బరిలో నిలవగా, బీఆర్ఎస్ కూడా అదే సంఖ్యలో అభ్యర్థులను రంగంలోకి దించింది. ఈ నేపథ్యంలో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ 19 వార్డుల్లో విజయం సాధించడం గమనార్హం. ఆయన కృషి, వ్యూహాత్మక ప్రణాళికలు కాంగ్రెస్ విజయానికి కీలకంగా నిలిచాయి.

# పార్కులకు హైడ్రా ప్రాణం

- భాగ్యలక్ష్మి కాలనీలో 6 పార్కులకు ఫెన్సింగ్
- గుడిమల్కాపూర్ 1452 గజాల పార్కు రక్షణ
- మొత్తం 3712 గజాలు.. రూ.37 కోట్ల విలువ
- ఒకే రోజు 7 పార్కులకు హైడ్రా విముక్తి



➤ మెయిన్‌లో..

# శేరిలింగంపల్లి అభివృద్ధిపై దృష్టి సారిస్తా

- మౌలిక సదుపాయాలు, సమస్యల పరిష్కారానికి పెద్దపీట :ఐఏఎస్ అధికారిణి జి. సృజన
- సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌ను కలిసిన బీఆర్ఎస్ నేత మిద్దెల మల్లారెడ్డి



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 13 (జనంసాక్షి): గ్రేటర్ హైదరాబాద్ పునర్వ్యవస్థీకరణలో భాగంగా నూతనంగా ఏర్పాటైన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తొలి కమిషనర్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారిణి జి. సృజన బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఉపాధ్యక్షు లు మిద్దెల మల్లారెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా ఆమెను కలుసుకున్నారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి కమిషనర్ సృజనకు శాలువా కప్పి, పూల బొకే అందజేసి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఏర్పడిన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు తొలి కమిషనర్‌గా జి. సృజన బాధ్యతలు స్వీకరించడం మంచి పరిణామమని, ఆహ్వానించదగ్గ విషయమని అన్నారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మెరుగైన మౌలిక సదుపాయాలు, పట్టణాభివృద్ధిపై కమిషనర్ సృజన ప్రత్యేక దృష్టి సారించి ఈ ప్రాంతానికి తనదైన ముద్ర వేస్తూ ముందుకు సాగాలని మల్లారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై కమిషనర్‌కు వివరించారు. దీనికి ఆమె సానుకూలంగా స్పందిస్తూ శేరిలింగంపల్లి, సైబరాబాద్ కమిషనరేట్ ప్రాంతాన్ని తనదైన శైలిలో అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తానని హామీ ఇచ్చారని మల్లారెడ్డి తెలిపారు. నూతన కమిషనర్ జి. సృజనకు శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల తరఫున శుభాకాంక్షలు తెలిపిన మల్లారెడ్డి.. ఆమె నాయకత్వంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



# ప్రజల ప్రేమాభిమానాలే నా బలం

- రాఘవేంద్ర కాలనీ వాసుల ఘన సన్మానం
- తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

హయత్ నగర్, ఫిబ్రవరి 13 (జనం సాక్షి) : హయత్ నగర్ డివిజన్ పరిధి లోని రాఘవేంద్ర కాలనీవాసులు తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ని ఘనంగా సన్మానిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర కాలనీవాసులు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల కాలంలో కాలనీ సమగ్ర అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని వారు తెలిపారు. సీసీ రోడ్ల నిర్మాణం, భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ, వీధి దీపాల ఏర్పాటు, తాగునీటి సదుపాయాల మెరుగుదల, పారిశుద్ధ్యం వంటి పలు అభివృద్ధి పనులు చేపట్టి కాలనీ రూపురేఖలను పూర్తిగా మార్చారని వారు అన్నారు. ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే స్పందించి, అధికారులతో సమన్వయం చేస్తూ ప్రజలకు న్యాయం చేసిన నాయకుడు నవజీవన్ రెడ్డి, అందరి హృదయా లలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని వారు కొనియాడారు. పార్టీలకు అతీతంగా ప్రజల కోసం అహర్నిశలు శ్రమించిన నిజమైన ప్రజా నాయకుడని వారు ప్రశంసించా రు. ఈ సందర్భంగా కాలనీ పెద్దలు, మహిళలు, యువత కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నవ జీవన్ రెడ్డి మాట్లాడుతూ "ప్రజల ప్రేమాభిమానాలే నా బలం. రాబోయే రోజుల్లో కూడా రఘువేంద్ర కాలనీ అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటాను" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం సభ్యులు, మహిళా సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## నవాబుపేట్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించిన గ్రామ సర్పంచ్ గాజుల గూడెం నరసింహారెడ్డి



**నవాబుపేట్, ఫిబ్రవరి 13(జనంసాక్షి):** విద్యార్థులకు చదువులకన్నా ముందు సంస్కారం గొప్పదని శుక్రవారం నవాబుపేట్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఆయన మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం ప్రతి ఒక్కరికి ఆరోగ్యం బాగుండాలంటే ఫుడ్డు మంచిగా విద్యార్థులకు అందించాలి ప్రతిరోజు ఆకుకూరలు కూరగాయలతో భోజనం చేసినట్లయితే విద్యార్థులు సుఖసంతోషాలతో ఉంటారని ఆయన అన్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడిసమాచారంతెలుసుకున్నారు. మధ్యాహ్నం భోజనం ప్రతిరోజు మీకు ప్రభుత్వం అందిస్తుందని ప్రతిరోజు కూరగాయలు పప్పు ధాన్యాలతో వస్తుందని కనుక్కున్నారు. విద్యార్థులు ఇచ్చిన సమాచారం మేరకు ప్రతి రోజు అన్నము, పప్పు, కూరగాయలు స్వీటు, అందిస్తున్నారని విద్యార్థులు పేర్కొన్నారు. మీకు ఏ ఒక్క రోజు మధ్యాహ్నం భోజనం రాకపోయినా నాకు సమాచారం ఇచ్చిన వెంటనే మీకు అందిస్తానని సర్పంచ్ నరసింహ రెడ్డి హామీ ఇచ్చారు. పాఠశాల మనది మనం ఉంటేనే పాఠశాల ఉంటుంది టీచర్లతోని ఎలాంటి ఇబ్బందులు ఉన్నా మాకు వెంటనే సమాచారం ఇవ్వాలని ఆయన అన్నారు. మండల పరిధిలోని స్థానికంగా ఉన్నటువంటి నవంబర్ ప్రాథమిక పాఠశాలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్ మరియు ప్రాథమిక పాఠశాలలో ఉన్న సమస్యలను గ్రామం పంచాయతీ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని ఆయన. విద్యార్థులు స్కూల్ టైం లో రోడ్లమీద తిరగవద్దని విద్యార్థులను బడి నుండి బయటికి వెళ్ళనివ్వకుండా ఉపాధ్యాయులు శ్రద్ధతీసుకోవాలని సర్పంచ్ నరసింహ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామం పంచాయతీ వార్డు సభ్యులు పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేట గ్రామ అభివృద్ధికి కృషి

### సర్పంచ్ పట్లూరి హైమావతి జగదీశ్వర్

**కేశంపేట, ఫిబ్రవరి 13 (జనంసాక్షి) :** ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో కొత్తపేట గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని సర్పంచ్ పట్లూరి హైమావతి జగదీశ్వర్ అన్నారు. శుక్రవారం గ్రామంలో గ్రామపంచాయతీ పాలకవర్గంతో కలిసి సర్పంచ్ హైమావతి పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. 10 లక్షల వ్యయంతో మహిళా సమాఖ్య నూతన భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. 11వ వార్డులో, హాస్టల్ సముదాయంలో మంచినీటి కొరత తీర్చేందుకు నూతన బోరు మోటర్ లను ప్రారంభించారు. ఇందిరమ్మ కాలనీలో కల్వర్టు, 5 వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీతోనే



గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. మహిళలు ఆర్థికంగా రాణించాలనే ఉద్దేశంతో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. వచ్చే వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటు న్నామన్నారు. గ్రామ పంచాయతీ పాలకవర్గం, ప్రజలందరి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని సర్పంచ్ హైమావతి జగదీశ్వర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కర్నాటి దర్శన్, పంచాయితీ కార్యదర్శి జగన్, వార్డు సభ్యులు కాడెమోని జంగయ్య, పుట్నాల అనూష రాజు , అల్లే ప్రవల్లిక సంతోష్, పసుల స్వప్న నరేష్ యాదవ్, కుమ్మరి శేఖర్, కుంటి పద్మ లక్ష్మయ్య, నందిగామ శిరీష రాజు, కాకునూరు కృష్ణ, కంఠం యాదయ్య, చుక్క శ్రీను, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లూరి మహేశ్వర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు వట్టెల అంజయ్య యాదవ్, నాయకులు రంగు శంకర్, నిర్ధవెల్లి జంగయ్య, అల్లే గణేష్, పాలాది పెంటయ్య, కద్దాల శ్రీధర్, అన్నం గారి బాలరాజ్, వట్టెల రవి యాదవ్, సౌదం పల్లి సంతోష్, క్యాతం మహేష్, పుట్నాల కృష్ణయ్య, పుట్నాల సురేష్, బాలరాజ్, దైవం, మహేష్, రాజు, నరేష్, యాదయ్య, ఆశీర్, మహేష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మణికొండ పాఠశాలలో విద్యార్థుల స్వీయ పరిపాలన దినోత్సవం

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 13 (జనంసాక్షి):** మణికొండ డివిజన్‌లోని పాఠశాలలో నిర్వహించిన " స్వీయ పరిపాలన దినోత్సవం కార్యక్రమం విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతా భావం క్రమశిక్షణను పెంపొందించే వేదికగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా విద్యార్థు లు ఒకరోజు పాటు ఉపాధ్యాయులు, ప్రధానో పాధ్యాయులుగా బాధ్య తలు స్వీకరించి బోధన, నిర్వహణ కార్యక్రమాలను సమ ర్థవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో మణికొండ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామకృష్ణ రెడ్డి , పాఠశాల ప్రధానోపాధ్యాయులు దశరథ్ నాయక్ , నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బూదోలు శ్రీరాములు , మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.



## మర్పల్లి రైల్వే గేటు 3 రోజులు మూసివేత

**మర్పల్లి ఫిబ్రవరి 13 (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలో ఉన్న రైల్వే గేట్ మరమ్మతుల కారణంగా నేటినుండి (శనివారం) 14-02-2026 ఉదయం 6 గంటల నుండి 16-2-2026 సోమవారం సాయంత్రం 6 గంటల వరకు మూసి వేస్తున్నట్లు రైల్వే అధికారులు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా రైల్వే లైన్ మరమ్మత్తులు పనులు జరుగుతాయని తెలిపారు. లెవెల్ క్రాసింగ్ నెంబర్ 18/టి వద్ద కిలోమీటర్ 35/6-7 వద్ద ఎస్ఎస్‌పిడిఎంఆర్ఎఫ్ మధ్య గేటును రైల్వే మరమ్మత్తులు, తాత్కాలిక పనుల వల్ల మూసివేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ప్రయాణికులు గమనించి గేట్ మరమ్మత్తుల కొరకు సహకరించాలని వారు కోరారు.



# ఆర్కతల గ్రామంలో ఉన్న సమస్యలన్నీ తీర్చి దిద్దడమే మానా లక్ష్యం గ్రామ సర్పంచ్ గంజాయి రేణుకరాములు.!!

**నవాబుపేట్, ఫిబ్రవరి 13 (జనంసాక్షి):** అర్కతల గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అంటూ గ్రామం పంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామసభ సమావేశాన్నిశుక్రవారం గ్రామ సర్పంచ్ గంజాయి రేణుక రాములు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గ్రామంలోని ఉన్న సమస్యలన్నీ రెండు సంవత్సరాల లోపు గ్రామాన్ని అభివృద్ధి చేసి తీరుస్తానని ఆమె అన్నారు. గ్రామంలో ఉన్న మొట్టమొదటి సమస్యలు అండర్ డ్రైనేజీ, సిసి కెమెరాలు, వీధి దీపాలు, మంచినీటి సమస్యలు వీటిని తొందరలో పూర్తి చేసి తీరుస్తానని హామీ ఇచ్చారు. ప్రాథమిక పాఠశాల కు కాంపౌండ్ వాల్, డ్వాక్రా మహిళా భవనం, అది తొందరలో రాబోతుంది దానిని కూడా రెండు సంవత్సరాలకు పూర్తిచేసి భవనాన్ని మాలి సంఘాలకు అప్పచెప్తామని ఆమె తెలిపారు. గ్రామంలోని మొట్ట మొదటిగా సిసి రోడ్లు గల్లి గల్లికి సిసి గ్రామాన్ని ఆదర్శ వంతంగా చేసి తీరుస్తానని అన్నారు. గ్రామంలోని నూతనంగా పంచాయతీ భవనాన్ని ఒక నాలుగు ఐదు నెలల పూర్తిచేసి పాత భవనం నుండి కొత్త భవనం చేరే విధంగా నా వంతు పూర్తి బాధ్యత తీసుకుంటానని అన్నారు. గ్రామంలోని ఉన్నటువంటి పాఠశాలలో విద్యార్థులు గతంలో 48 మంది విద్యార్థులు ఉండగా ఈస్ సంవత్సరం మాత్రం విద్యార్థుల సంఖ్య తగ్గిపోయిందని ఆమె అన్నారు. అందుకు మన గ్రామం నుండి పాఠశాలను మూసివేయకుండా ప్రతి ఒక్క తల్లిదండ్రులు మనమందరం కలిసి మన ప్రైవేట్ స్కూళ్లకు బందు చేసి ప్రభుత్వ పాఠశాలకు గ్రామమంతా సమావేశాన్ని ఏర్పాటు పాఠశాలలో విద్యార్థులను పిలిచే విధంగా ప్రయత్నం చేద్దామని ఆమె అన్నారు. కార్యక్రమానికి సభ పంచాయతీ కార్యదర్శి ఉమా మాట్లాడుతూ గ్రామంలోని మొట్టమొదటిగా ఇంట్రి టాక్స్‌లు చాలా మంది పెండింగ్లో ఉన్నవి వాటిని తొందరగా టాక్సు కట్టినట్లయితే గ్రామానికి అవసరమున్న పనులు పూర్తి చేస్తామని ఆమె అన్నారు. ప్రస్తుతం గ్రామంలో ఇంటి టాక్స్ లు మూడు లక్షల వరకు రావాలి వాటిని తొందరగా టెన్షన్ కట్టాలని ఆమె అన్నారు. మాజీ సర్పంచ్ వడ్డే రాములు మాట్లాడుతూ గ్రామమంతా ఏకమై గ్రామంలోని ఉన్న సమస్యలన్నీ తీర్చి దిద్దినట్లైతే మండలంలోమన అర్కతల ఆదర్శ గ్రామం ఆదర్శవంతంగా చేయడమే మన గ్రామ పెద్దలు అందరూ ఆదర్శంగా ఉండి అందరం కలిసి పెండింగ్లో ఉన్న పనులన్నీ పూర్తి చేసినట్లయితే గ్రామం ఆదర్శవంతంగా ఆయన అన్నారు. పిఎసిఎస్ మాజీ చైర్మన్ పోలీస్ రామ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని ఉన్న సమస్యలన్నీ తన వద్దకు వచ్చినట్లయితే మన స్థానికుడైన చేవెళ్లే ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆధ్వర్యంలో నిధులను మంజూరు చేయించే బాధ్యత నాదే అని ఆయన అన్నారు. బి బ్లాక్ అధ్యక్షుడు పోలీస్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని వారందరూ అనుమతులను పక్కనపెట్టి గ్రామాన్ని ఆదర్శవంతంగా చేద్దామని ఆయన అన్నారు. మాజీ ఉపసర్పంచ్ సంగారెడ్డి మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను ప్రతి ఒక్కరూ పాఠశాలకు పంపించినట్లయితే వారు కోరుకున్న లక్ష్యాన్ని చేరేవరకు విద్యార్థులను ప్రతి ఒక్కరు పాఠశాల పంపించాలని ఆయన అన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు తలారి శేఖర్,మాట్లాడుతూ గ్రామంలోని అంగన్వాడి సెంటర్లలో టీచర్ లేక ఆయన లేక విద్యార్థులు ఇబ్బందులు ఉన్నారని వారికి గ్రామస్తుల ఆధ్వర్యంలో ఒక అంగన్వాడి టీచర్ నిఎన్నుకున్నట్లయితే మూడు సంవత్సరాల నుండి ఏడు సంవత్సరాలలో పిల్లలను అంగన్వాడి సెంటర్లలో టీచర్ను నియమించాలని ఆయన అన్నారు.



గ్రామంలోని ఉపాధి హామీ పనికి వెళ్లే ప్రతి కూలికి డబ్బులు అందే విధంగా ఫీల్డ్ అసిస్టెంట్ చేయాలని గ్రామ సర్పంచ్ రేణుక తెలిపారు. గత సంవత్సరంలో ఒక్కొక్కరికి రెండు నుండి మూడు వారాల డబ్బులు ఉపాధి హామీ కూలీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఉపాధి హామీ కూలీలు పేర్కొన్నారు. మా ఉపాధి కూలీలకు గత సంవత్సరంలో రావలసిన రెండు మూడు వారాల డబ్బులు వచ్చే పై అధికారులతో మాట్లాడి మా సమస్యను తీర్చాలని ఉపాధి హామీ కూలీలు గ్రామ సర్పంచ్ రేణుక రాములును కోరినారు. ముందుగా గ్రామంలో డ్రైనేజీ పనులు పూర్తి చేయాలి సిసి కెమెరాలు ముందుగా ఏర్పాటు చేసినట్లయితే గ్రామంలో దొంగతనాలు జరుగుతున్న సందర్భంగా అది వీటి ద్వారా ముందుకొచ్చి గ్రామంలో గ్రామంలోని ఉన్న సమస్యలన్నీ కనిపిస్తాయని రేణుక రాములు అన్నారు. 15 రోజులకు ఒకసారి గ్రామ సర్పంచ్ , వార్డు సభ్యులు అందరూ కలిసి ఒక్కొక్క వార్డులో తిరిగి సమస్యను తెలుసుకోవాలని అన్నారు. మన గ్రామంలో 9 వార్డు ఉన్నాయి కాబట్టి అందరం కలిసి అన్ని వార్డుల్లో తిరిగి సమస్యలను తెలుసుకోవాలని అన్నారు. ఈ సమస్యలన్నీ గ్రామసభ ఏర్పాటు చేసిన సందర్భంగా అక్కడ గ్రామస్తుల ఆధ్వర్యంలో ఆ సమస్యలు పూర్తిచేసే విధంగా చేద్దామని గ్రామ సర్పంచ్ రేణుక అన్నారు.

ఈ గ్రామసభ కార్యక్రమంలో మండల పిఏసి ఎస్ మాజీ చైర్మన్ పోలీస్ రామ్ రెడ్డి, మాజీ సర్పంచి వడ్డే రాములు, బి బ్లాక్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి శేఖర్, మాజీ ఎంపిటిసి తలారి యాదయ్య, మాజీ ఎంపీటీసీ గంజాయి దేవయ్య, మాజీ ఉపసర్పంచ్ సంగారెడ్డి, వడ్డీ నర్సింగ్, నవీన్, కావలి దేవయ్య, మాజీ సర్పంచ్ రాములు, ప్రాథ మిక పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్, డ్వాక్రా మహిళా సంఘాలు, గ్రామం పెద్దలు, వివి ధ సంఘాల యువజన నాయకులు, అమ్మలు, గ్రామ పెద్ద లు, వివిధ పార్టీల నాయకులు గ్రామం ప్రజలు పాల్గొన్నారు.

# హత్తిగూడ కుంట, ప్రభుత్వ భూములపై అక్రమ వెంచర్

- వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఐ నేతల డిమాండ్
- స్థానిక ఎంఆర్‌వోకు వినతిపత్రం



**అబ్దుల్లాపూర్‌మెట్ , (జనంసాక్షి):** అబ్దుల్లాపూర్ మెట్ మండలం పరిధిలోని హత్తిగూడ రెవెన్యూ సర్వే నెం.19 మరియు హయత్నగర్ మండలం బాగ్ హయత్నగర్ సర్వే నెం.190లో సుమారు 6 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న పురాతన కుంటను, దానికి అనుబంధంగా ఉన్న ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించి అక్రమ వెంచర్ చేసి విల్లాల నిర్మాణం చేపడుతున్నారని స్థానికులు ఆరోపించారు. వివరాల ప్రకారం, ఎల్బీ నగర్ సర్కిల్ పరిధిలోని పలు కాలనీల వర్షపు నీరు ఈ కుంటలోకి చేరుతుంది. అయితే కుంట అలుగు ద్వారా ఆయకట్టుకు వెళ్లే నాలాను సుమారు 10 అడుగుల మేర మట్టి పోసి పూడ్చివేసి, ట్యాంక్ ఓవర్‌ఫ్లో నీటి ప్రవాహాన్ని పూర్తిగా అడ్డుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీని వలన భవిష్యత్తులో భారీ వర్షాల సమయంలో కాలనీలు ముంపుకు గురయ్యే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా నాలా పక్కన ఉన్న సర్వే నెం.12లోని 1.5 ఎకరాలు, సర్వే నెం.19లోని 1.00 ఎకరం, అలాగే 2.5 ఎకరాల బిల్ల దాఖల ప్రభుత్వ భూమి కలిపి మొత్తం సుమారు 5 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రైవేట్ భూమితో కలిపి అక్రమంగా వెంచర్ వేసి విల్లాల నిర్మాణం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ అంశంపై ఇప్పటికే 2023లో మండల రెవెన్యూ అధికారికి, ఆర్డీవోకు, కలెక్టర్‌కు, ఇరిగేషన్ అధికారులకు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఫిర్యాదులు చేసినప్పటికీ స్పష్టమైన చర్యలు తీసుకోలేదని బాధితులు తెలిపారు. కొంతకాలం పనులు నిలిపివేసినా, ప్రస్తుతం మళ్లీ యథేచ్ఛగా నిర్మాణాలు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆందోజు రవీంద్రచారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి, సిపిఐ అబ్దుల్లాపూర్‌మెట్ మండల కార్యదర్శి అజ్మీర హరి సింగ్ నాయక్, జెఎన్ఎన్‌యుఆర్ఎం శాఖ కార్యదర్శి వర్త్య రమేష్ నాయక్, ధూపం నిరంజన్ తదితరులు పాల్గొని స్థానిక ఎంఆర్‌వోకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ భూమిపై వెంటనే రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సంయుక్తంగా ఏ.డి. సర్వే నిర్వహించి ఆక్రమణలను తొలగించాలని, కుంట అలుగు నాలాను పునరుద్ధరించి ప్రజల ప్రయోజనాలను కాపాడాలని సిపిఐ నేతలు డిమాండ్ చేశారు. కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని రక్షించడంతో పాటు భవిష్యత్తులో ముంపు సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## వీధి జంతువుల సంరక్షణకు డిసీని కలిసిన మార్గ్ ప్రతినిధులు



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 13 (జనంసాక్షి):** వీధి జంతువుల సంరక్షణకు సంబంధించిన పలు అంశాలపై మార్గ్ ప్రతినిధులు నార్సింగ్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి ని కలిశారు. ఈ సందర్భంగా వేసవి నేపథ్యంలో జంతువుల కోసం నీటి కుండీల ఏర్పాటు, వీధి కుక్కల జనాభా నియంత్రణ కోసం బర్త్ కంట్రోల్ ఆపరేషన్స్ , అలాగే రేబీస్ టీకాల కార్యక్ర మాలకు ప్రభుత్వ సహకారం అందించాలని మార్గ్ ప్రతినిధులు కోరారు. డీసి సానుకూలంగా స్పందిస్తూ, ప్రజలకు కుక్కల వల్ల కలిగే ఇబ్బందులు తగ్గే విధంగా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ ఆధ్వర్య ంలో నిర్వహించే బర్త్ కంట్రోల్ కార్యక్రమాలకు స్వచ్ఛంద సేవకులు ముం దుకు వచ్చి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఈ కార్యక్రమాలకు ప్రభుత్వ మద్దతు పొందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మార్గ్ సభ్యులతో పాటు మాజీ కౌన్సిలర్లు నవీన్ కుమార్, పద్మారావు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తిని విద్యార్థులు, యువత అలవర్చుకోవాలి

### మాజీ ఎమ్మెల్సీ చిరుపల్లి సీతారాములు భగత్ సింగ్ యువ దినోత్సవాలను జయప్రదం చేయాలని పిలుపు

**ముషీరాబాద్, (జనంసాక్షి):** స్వాతంత్రోద్యమంలో వీరోచితంగా పోరాడి, దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన భగత్ సింగ్ స్ఫూర్తిని విద్యార్థులు, యువత అలవర్చుకోవాలని మాజీ ఎమ్మెల్సీ చిరుపల్లి సీతారాములు సూచించారు. ఈ మేరకు శుక్రవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన స్మారక క్రీడోత్సవ ఆహ్వాన కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షహీద్ భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫిబ్రవరి 23 నుండి మార్చి 23 వరకు జరిగే స్మారక యువజన ఉత్సవాలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్ యొక్క త్యాగం, పోరాట పటిమ విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా ఉంటుందన్నారు. భగత్ సింగ్ కుల, మత తత్వాన్ని వ్యతిరేకించి పోరాడారనీ, మత సామరస్యం కోసం పాటుపడ్డారన్నారు. దేశం కోసం పోరాడి త్యాగాలు చేసిన వారి చరిత్రను నేడు వక్రీకరిస్తున్నారనీ అన్నారు. లౌకిక తత్వం, ప్రజాస్వామ్యం, రాజ్యాంగం పై జరుగుతున్న దాడికి వ్యతిరేకంగా యువత విద్యార్థులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఆహ్వాన సంఘ అధ్యక్షులు జె కే శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టీ నాగరాజు, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్ లు, మాట్లాడుతూ ఈ క్రీడ ఉత్సవాలు విద్యార్థులు యువతలో సామాజిక చైతన్యాన్ని పెంచుతాయని అన్నారు. నేడు విద్యార్థులు యువత గంజాయి డ్రగ్స్ మత్తులో పడి జీవితాలు నాశనం చేసుకుంటున్నారని, గంజాయి డ్రగ్స్ కు వ్యతిరేకంగా విద్యార్థులు, యువతలో చైతన్యవంతం తీసుకొచ్చే కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. పాలక ప్రభుత్వాలు విద్యార్థులను గంజాయి మత్తులో ముంచి విద్య, ఉద్యోగాలు, వైద్యం,నిరుద్యోగ సమస్యలపై మాట్లాడకుండా చేస్తున్నారని విమర్శించారు. విద్యార్థులను గంజాయి,డ్రగ్స్ మత్తు తో పాటు, కులం మత్తు, మతం మత్తు, మతోన్మాద మత్తులోకి దించుతున్నారని ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. భగత్ సింగ్ కోరుకున్న విధంగా మతసామరస్యం కోసం, మతోన్మాదానికి వ్యతిరేకంగా యువత విద్యార్థులు పోరాడాల న్నారు. విద్యార్థులు యువత దేశభక్తి, అభ్యుదయ ఆలోచనలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సే నో టూ డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రతి సంవత్సరం భగత్ సింగ్ స్మారక క్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం డ్రగ్స్, గంజాయి రహితంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతామని చెప్పినా, గంజాయి మాఫియా ఆగడాలు మాత్రం ఆగడం లేదన్నారు. విద్యార్థులు



యువత వర్తమాన రాజకీయ అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని, భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వాన్ని పెంపొందిస్తామని అన్నారు. అందరికీ విద్యా, అందరికీ ఉద్యోగాలు వచ్చేవరకు ప్రభుత్వంపై పోరాడాలని సూచించారు. డి.వై.ఎఫ్.ఐ, ఎస్.ప్.ఐ జిల్లా కార్యదర్శిలు జావీద్, అశోక్ రెడ్డి లు మాట్లాడుతు నెల రోజులు జరిగే ఈ ఉత్సవాలలో క్రికెట్, కబడ్డీ,ఖోఖో, చేస్, వెయిట్ లిఫ్టింగ్, బాడీ బిల్డింగ్, వ్యాస రచన, డ్రాయింగ్ పోటీలు టుకే రన్, భగత్ సందేశ్ ర్యాలీ, ముగింపు సభ కార్యక్రమాలు ఉంటాయన్నారు. విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో డి వై ఎఫ్ ఐ మాజీ నాయకులు మహేందర్, శ్రీనివాస్ రావు, కిరణ్, సైదులు, వీరయ్య, రాములు, కృష్ణ,ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు లెనిన్, హ్యాస్మి బాబు, నాగేందర్, శ్రీమాన్, రాజయ్య, శ్రీనివాస్, రజనీకాంత్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## బీరప్పగడ్డలో దోమల నివారణకు ఫాగింగ్ వాహనం ప్రారంభం

### పరమేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం



**ఉప్పల్ (జనంసాక్షి):** ఉప్పల్ పరిధిలోని బీరప్పగడ్డ డివిజన్‌లో దోమల సమస్య తీవ్రరూపం దాల్చడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్య ంలో ఫాగింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. డివిజన్ సీనియర్ నాయకుడు ఈర్షాద్ ఖాన్ తన సొంత ఖర్చుతో ఫాగింగ్ మిషన్‌ను అందుబాటులోకి తెచ్చి ప్రజలకు ఉపశమనం కల్పించే ప్రయత్నం చేశారు. ఈ ఫాగింగ్ మిషన్ వాహనాన్ని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచా ర్జ్ మందుమూల పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, బీరప్పగడ్డ డివిజన్‌లో దోమల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రతి బస్తీ, కాలనీలో సమగ్రంగా ఫాగింగ్ చేపట్టి దోమల నివారణకు కృషి చేయాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుకు వచ్చిన ఈర్షాద్ ఖాన్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఈర్షాద్ ఖాన్, చిలకనగర్ డివిజన్ ఇంచార్జ్ ఆకిటి ఆగం రెడ్డి, మోషిన్, అఫ్జల్, అన్వర్, యాసిన్, నవీద్, పాండు, జునైద్, పవన్, జయమ్మ, అనిత, అశోక్ తదితర బీరప్పగడ్డ డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## మణికొండ సమస్యలపై కమిషనర్‌ని కలిసిన ఆర్డబ్ల్యూఏ ఫెడరేషన్



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి13 (జనంసాక్షి):** సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీజన ని మణికొండ ఆర్‌డబ్ల్యూఏల ఫెడరేషన్ ప్రతినిధులు అధ్యక్షు డు ఆర్. వంశీ నాయకత్వంలో కలిశారు. పెండింగ్ పనుల పూర్తి, క్యాన్ బకా యిలపై ఉపశమనం, ఆక్రమణల తొలగింపు, ఆస్తి పన్ను సమస్యలు, పార్కుల అభివృద్ధి, ప్యాచ్ వర్క్ కనెక్టివిటీ రహదారుల అభివృద్ధి వంటి అంశాలను ప్రతినిధులు ప్రస్తావించారు. వర్షాకాలంలో వరద నివారణ చర్యలపై కూడా చర్చించారు. కమిషనర్ సమస్యలను శ్రద్ధగా విని, త్వరితగతిన చర్యలు తీసు కుంటామని, త్వరలో ప్రాంతాన్ని సందర్శిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ సభ్యులు ప్రవీణ, బాబురావు, డా.పి.అవినాష్ పాల్గొన్నారు.

# కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఓయూలో క్రికెట్ టోర్నమెంట్

**సికింద్రాబాద్ (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి నరేశ్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి భారీ క్రికెట్ టోర్నమెంట్ (కేసీఆర్ కప్ - 2026) ను ఓయూలో ప్రారంభించారు. ఈ సంద ర్భంగా కొంపల్లి నరేష్ యువతలో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ఇటువంటి టోర్న మెంట్లు ఉపయోగపడతాయని అన్నారు. యూనివ ర్సి టీలు, అనుబంధ కళాశాలల నుంచి దాదాపు 25 టీమ్ లు పాలోనవున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి టోర్నమెంట్లో మొదటి స్థానంలో నిలిచిన జట్టుకు రూ. 20వేలు, రెండవ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.10 వేల నగదు బహుమతితో పాటు ట్రోఫీ అందజేస్తామని వివరించారు. ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వీరమళ్ళ రామనర్సింహా గౌడ్, బీఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పెద్దమ్మ రమేష్, చాటారి దశరథ్, రమేష్ గౌడ్, ఓయూ




నాయకులూ పవన్ కుమార్, నాగేందర్, సురేష్, హరీష్, బండి భారత్, కార్తీక్ రెడ్డి, సాధనందు, యస్వంత్, మహేందర్, నితీష్, పాల్గొన్నారు.

# అలియాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల్లో మిశ్రమ ఫలితాలు

**శామీర్ పేట్, జనవరి 13(జనంసాక్షి):** అలియాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్,ప్రతి పక్షం బి ఆర్ ఎస్ పార్టీలకు సరియైన మెజారిటీ రాకపోవడంతో బీజేపీ, ఇండిపెండెంట్, బిఎస్పిల సపోర్టు అవసరం ఏర్పడింది. అలియాబాద్ మున్సిపల్ లో మొత్తం 20 వార్డ్ స్థానాలకు గాను కాంగ్రెస్ - 8, బిఆర్ఎస్- 7, బీజేపీ - 3,ఇండిపెండెంట్- 1,బిఎస్ పి- 1 సీట్లు గెలిచారు. దీంతో ఇరుపార్టీలకు పూర్తి మెజారిటీ రాకపోవడంతో గెలిచిన మిగత అభ్యర్థులే కీలకం కానున్నారు.

**బిఎస్పీ పార్టీ అభ్యర్థి వెంకటేష్‌ను బీజేపీ పార్టీ కిడ్నప్‌కు ప్రయత్నం:**

అలియాబాద్ మున్సిపాలిటీలో అధికార, ప్రతి పక్ష పార్టీలకు మెజారిటీ స్థానాలు లేకపోవడంతో చైర్మన్ పదవికి కీలకంగా బీజేపీ ముగ్గురు, బి ఎస్పీ ఒకరు అభ్యర్థులు గెలువడంతో ఒక బి ఎస్పీ అభ్యర్థి వెంకటేష్ ను బీజేపీ నాయకులు కిడ్నప్ చెయ్యడానికి ప్రయత్నిచడంతో అధికార పార్టీ నాయకులు అభ్యర్థిని విడిపించారు. పోలీసుల



జోక్యంతో గొడవ సద్దు మణిగింది.

**మూడు చింతల పల్లి మున్సిపాలిటీ చైర్మన్ కైవసం చేసుకున్న బిఆర్ఎస్ పార్టీ :**

మూడుచింతలపల్లి మున్సిపాలిటీలో మొత్తం 24 వార్డు స్థానాలుండగా బిఆర్ఎస్ - 14,కాంగ్రెస్ - 9, బీజేపీ - 1 స్థానాలను గెలిచాయి. మెజారిటీ స్థానాలు గెలిచిన బి ఆర్ ఎస్ పార్టీ చైర్మన్ పదవిని కైవసం చేసుకోవడానికి క్యాంపు రాజకీయాలకు తెరలేపారు.

# సైబరాబాద్ కమిషనర్ సృజనకి కాంగ్రెస్ నేతల శుభాకాంక్షలు



**రాజేంద్రనగర్, (జనంసాక్షి):** నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన సైబరాబాద్ కమిషనర్ సృజన ను స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు జితేందర్, కిరణ్, తాజుద్దీన్, మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణలు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మణికొండ లింక్ రోడ్డు అభివృద్ధి పనులను త్వరగా ప్రారంభించాలని, నెక్నాంపూర్ చెరువు శుద్ధి కేంద్రం పనులను ప్రారంభించాలని కోరారు. ఈ సూచనలకు సృజన అనుకూలంగా స్పందించి, మణికొండలోని అన్ని కాలనీ వాసులతో చర్చలు జరపుతామని హామీ ఇచ్చారు. అలాగే నార్సింగ్ సర్కిల్ డిసి కృష్ణమోహన్ రెడ్డిని కలిసి మహాశివరాత్రి రంజాన్ పండుగలు సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేయాలని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరారు దీనిపై స్పందించిన డిసి త్వరలో పర్యటించి దేవాలయాలు మసీదులను సందర్శించి ఏర్పాట్లు చేస్తానని హామీ ఇచ్చారు.

# మొయినాబాద్ మున్సిపాలిటీలో హాంగ్



**మొయినాబాద్, (జనంసాక్షి):** మొయినాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో 26 వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ 10, బీఆర్ఎస్ 07, బీజేపీ 04, స్వాతంత్ర 05 వార్డులు గెలుచుకున్నాయి.

గెలిచిన అభ్యర్థులు..

1వార్డు సదువు శ్రీలత-బీఆర్ఎస్
2వ వార్డు బేగంబీ- కాంగ్రెస్
3వ వార్డు బిల్లాపాటి కవిత-స్వతంత్ర
4వ వార్డు షాబాద్ కిషన్-బీజేపీ
5వ వార్డు సన్వెల్లి అమరేందర్ రెడ్డి కాంగ్రెస్
6వ వార్డు ఏం.మాణిక్యం-బీఆర్ఎస్
7వ వార్డు చాకలి యాదగిరి- కాంగ్రెస్
8వ వార్డు మచ్చే శంకరయ్య- బీఆర్ఎస్
9వ వార్డు ముదిగొండ ప్రభాకర్ యాదవ్-బీజేపీ
10వ వార్డు పల్లగోల్ల విజయలక్ష్మి- కాంగ్రెస్
11వ వార్డు పద్యపాగా మహేష్- స్వతంత్రం
12వ వార్డు అవురం విక్రం రెడ్డి- కాంగ్రెస్
13వ వార్డు గడ్డం లక్ష్మీ- స్వతంత్రం
14వ వార్డు కరోల్ల శ్రీధర్- బీఆర్ఎస్
15వ వార్డు అప్పాల సంధ్యా-బీఆర్ఎస్
16వ వార్డు జంగం గీతావనజాక్షి- కాంగ్రెస్
17వ వార్డు పాటి పావని- బీఆర్ఎస్
18వ వార్డు చెగురి అరుణ- కాంగ్రెస్
19వ వార్డు కళ్లెం జగపతి యాదవ్- బీజేపీ
20వ వార్డు గునుగుర్తి శిరీష- బీఆర్ఎస్
21వ వార్డు జీ.అనసూయా- స్వతంత్రం
22వ వార్డు గరుగు రాజు స్వతంత్రం
23వ వార్డు కె.ప్రియాంక- కాంగ్రెస్
24వ వార్డు షేక్ వాజీద్- కాంగ్రెస్
25వ వార్డు దుబ్బ సోనియా- కాంగ్రెస్
26వ వార్డు పీ.మమత రెడ్డి- బీజేపీ

# ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఫలితాలు గెలుపొందిన వార్డులు

ఇబ్రహీంపట్నం, (జనంసాక్షి)

వార్డు 1 -- ముత్యాల శ్యామల -- బీజేపీ
వార్డు 2 -- నీళ్ల భాను బాబు గౌడ్ -- కాంగ్రెస్
వార్డు 3 -- దాసరి మురళీకృష్ణ -- స్వతంత్ర
వార్డు 4 -- కొండ్రు ప్రవీణ్ కుమార్ -- బీఆర్ఎస్
వార్డు 5 -- జెర్కొని మమత బీఆర్ఎస్
వార్డు 6 -- అమినా బేగం -- కాంగ్రెస్
వార్డు 7 -- టేకుల సుదర్శన్ రెడ్డి -- బీఆర్ఎస్
వార్డు 8 -- వర్తయ్య రాందాస్ -- కాంగ్రెస్
వార్డు 9 -- దారు రాఘవేంద్రర్ రావు -- కాంగ్రెస్
వార్డు 10 -- దొంతరమోని భార్గవి కాంగ్రెస్
వార్డు 11 -- కొండ్రు శ్రీలత రాంబాబు -- బీఆర్ఎస్
వార్డు 12 -- కొండిగారి త్రిలోక్ -- బీఆర్ఎస్
వార్డు 13 -- ఇందూరి శ్రీనివాస్ -- కాంగ్రెస్
వార్డు 14 -- ఏదుల విజయలక్ష్మి -- కాంగ్రెస్
వార్డు 15 -- క్యామ శంకర్ -- బీఆర్ఎస్
వార్డు 16 -- అల్వాల జ్యోతి -- బీఆర్ఎస్
వార్డు 17 -- మడుపు లక్ష్మమ్మ -- బీఆర్ఎస్
వార్డు 18 -- సిద్ధం భానుప్రియ -- బీజేపీ
వార్డు 19 -- ఆకుల యాదగిరి -- బీఆర్ఎఎస్
వార్డు 20 -- మంద జయ -- బీఆర్ఎస్
వార్డు 21 -- చిలకల బుగ్గ రాములు -- బీఆర్ఎస్
వార్డు 22 -- కప్పరి స్రవంతి -- కాంగ్రెస్
వార్డు 23 -- నీలం శ్వేత - బీఆర్ఎస్
వార్డు 24 -- గూడూరి గిరి -- బీఆర్ఎస్

# బ్రహ్మోత్సవాలకు ఘనంగా శ్రీకారం



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి):** మేడ్చల్ నియోజకవర్గం కీసర మండలంలోని కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మేడ్చల్ నియోజకవర్గ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు. ఫిబ్రవరి 13 నుండి 18 వరకు నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలు శుక్రవారం మాఘ బహుళ ఏకాదశి సందర్భంగా ఉదయం గణపతి పూజతో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల భాగంగా నిర్వహిస్తున్న జాతర కార్యక్రమాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడా పోటీలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవుతున్నారు.

# హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే

**కాప్రా, (జనంసాక్షి):** హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను శుక్రవారం బుద్ధ భవన్‌లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని చర్లపల్లి చెరువు సుందరీకరణ పనులు వేగమంతం చేయాలని కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ త్వరలోనే పూర్తి చేస్తామనిహామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ చర్లపల్లిడివి జన్ అధ్యక్షుడు నేమూరి మహేష్‌గౌడ్ పాల్గొన్నారు.



# మహమ్మద్ బాబావి 9 మేకలు చోరీ

**జిల్లేడు చౌదరి గూడ ట్టణలో తరచూ చోటు చేసుకుంటున్న మేకల చోరీ**

మహమ్మద్ బాబా తన ఇంటి దగ్గర కోటంలో 28 మేకలు తాళతో కటివయగా అందులో నుంచి 9మేకలు చోరీ చేశారు గతంలో కూడా మండలంలో మేకల చోరీ జరిగింది మరల జరగడం రైతులు హడాలి పడ్డారు. ట్టణ ఇన్స్పెక్టర్ విజయ్ తెలిపిన వివరణ మేరకు మహమ్మద్ బాబా ఇచ్చిన పిటిషన్ స్వీకరించి కేసు నమోదుచేసి దర్యాప్తు ముమ్మరం చేశామని తెలిపారు.

# మృతురాలి కుటుంబానికి బిఎన్ఆర్ ట్రస్ట్ ఆర్థిక సహాయం



**యాచారం, ఫిబ్రవరి 13 (జనంసాక్షి):** మండల పరిధిలోని నందివనపర్తి గ్రామానికి చెందిన పగిళ్ళ సత్తమ్మ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న బి ఎన్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ శేఖర్ రెడ్డి అక్కడికి చేరుకొని మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ట్రస్ట్ తరఫున 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నూకం శ్రీలత-మహేందర్ గ్రామస్తులు తెలుగ మల్ల రవి, పంది సుధాకర్, బండి అలెగ్జాండర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# లయన్ ప్రేమ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని అనాధాశ్రమానికి చీరెల పంపిణీ

**శేరిలింగంపల్లి, (జనంసాక్షి) :** స్నేహశీలి, నిరాడంబరుడు, సామాజికవేత్త ఆయన లయ న్ ప్రేమ్ కుమార్ జన్మదిన పురస్కరిం చుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ మెగాసిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అమీన్పూర్ పరిధి అమ్మానాన్న ఆశ్ర మం ఓ(సీనియర్ సిటిజన్స్ హోమ్)లో మహిళ లకు చీరల పంపిణీ, పురుషులకు షర్ట్స్ ప్యాం ట్లు పంపిణీ చేయడం జరిగింది. ఎర్రగడ్డలోని ఈఎస్ఐ ఆసుపత్రిలో రోగులకు అల్పాహార భోజనాన్ని ఉచితంగా పంపిణీ జరిగింది. ఉద యం 10 గంటల సమయంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మెగాసిటీ అధ్యక్షులు లయన్ రాజేష్ సారంగం నేతృత్వంలో అమ్మ నాన్న ఆశ్రమం లో బట్టలను, దుస్తులను అందించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా రాజేష్ సారంగం మాట్లాడుతూ మృదుస్వభావి, సామాజికవేత్త అయిన తన ఆప్తమిత్రుడు లయన్ ప్రేమ్ కుమార్ జన్మదిన పురస్కరించుకొని ఏదైనా సేవా కార్యక్రమాన్ని నిర్వహించాలన్న సంకల్పంతో అమీన్పూర్ పరిధి



అమ్మానాన్న ఆశ్రమం లోని సీనియర్ సిటిజన్స్ కి, అనాధలకు చీరలను, ప్యాంట్స్, షర్టులను అందించడం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. సామాజిక సేవా రంగంలో ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతను నిర్వర్తించ గలిగితే సమాజంలో అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అభిప్రాయపడ్డారు. లయన్స్ క్లబ్ ఆఫ్ మెగాసిటీ అనేక సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టి కొనసాగిస్తుందని, లయన్ ప్రేమ్ కుమార్ జన్మదినం రోజున తమ వంతు బాధ్యతగా కొంతమందికి హితోదికంగా దుస్తులను పంపిణీ చేయడం సంతృప్తిని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మెగాసిటీ ప్రతినిధులు లయన్ శేషగిరి రాజు, లయన్ వెంకట్రాంరెడ్డి పాల్గొన్నారు.




# జనంసాక్షి వార్తకు స్పందన

**మల్కాజిగిరి ఫిబ్రవరి13(జనంసాక్షి):** మౌలాలి సర్కిల్ పరిధిలోని ఆర్కే హెచ్ కాలనీలో నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన ఒక భవన నిర్మాణాన్ని టౌన్ ప్లానింగ్ అధికారులు శుక్రవారం సీజ్ చేశారు. ఈ నెల 1వ తేదీన 'జనంసాక్షి' దినపత్రికలో ప్రచురితమైన "మల్కాజిగిరిలో అక్రమ కాసుల వేట" కథనానికి ఉన్నతాధికారులు స్పందించారు. చీఫ్ సిటీ ప్లానర్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు సెక్షన్ అధికారి సంగీత తన సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టారు. అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం సాగుతున్నట్లు గుర్తించిన అధికారులు, భవన యజమానికి నోటీసులు జారీ చేసి నిర్మాణ పనులను నిలిపివేశారు. అనంతరం భవనాన్ని సీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా అధికారులు హెచ్చరించారు.

# సైబరాబాద్ పోలీస్ 23 ఏళ్ల ప్రస్థానం... అత్యాధునిక సాంకేతికతతో ప్రత్యేక గుర్తింపు

## టిహబ్‌లో సైబరాబాద్ పూర్వ సిపిలకు ఘన సన్మానం



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 13 (జనంసాక్షి) :** సైబరాబాద్ కమిషనరేట్ పోలీస్ అధికారుల అపూర్వ సేవలకు, విద్యుక్త ధర్మానికి చూస్తుండగానే 23 ఏళ్లు గడిచిపోయాయని... ఆధునిక పోలీసింగ్‌కు ప్రతీకగా ఎదిగిన కమిషనరేట్ సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ అని తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి పేర్కొన్నారు. సైబరాబాద్ కమిషనరేట్ 24వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం టి -హబ్ లో ప్రత్యేక స్మారక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిజిపి సైబరాబాద్ కమిషనరేట్ పోలీస్ కమిషనర్ డా.ఎం.రమేష్‌తోపాటు మాజీ కమిషనర్లు, సీనియర్ రిటైర్డ్ అధికారులు పాల్గొన్నారు. ఈ క్రమంలో సైబరాబాద్ కమిషనరేట్ తొలి కమిషనర్, తెలంగాణ రాష్ట్ర మాజీ డిజిపి డా. ఎం. మహేందర్ రెడ్డి, ఎస్. ప్రభాకర్ రెడ్డి, ద్వారకా తిరుమలరావు, స్పెషల్ హోం సెక్రటరీ సివి ఆనంద్, వి.నవీన్ చంద్ర, సందీప్ శాండిల్యా తది త రు లుకూడా ఈ ప్రత్యేక కార్యక్రమానికి హాజరై కమిషనరేట్ అభివృద్ధిలో తమ ప్రయాణాన్ని గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. ఈ సందర్భంగా మాజీ కమిషనర్లు మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న నగర అవసరాలకు అనుగుణంగా సాంకేతిక ఆధారిత ఆధునిక పోలీసింగ్ అమలు చేయడం ద్వారా సైబరాబాద్ పోలీస్ ప్రత్యేక గుర్తింపు సాధించిందని తెలిపారు. ప్రజలతో సాన్నిహిత్యం, పారదర్శకత, వేగవంతమైన సేవలే సమర్థ పోలీసింగ్‌కు బలమని పేర్కొన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి మాట్లాడుతూ సైబరాబాద్‌లో సేవలందించిన అధికారులు కట్టుదిట్టమైన పనితీరు, సమర్థతతో కమిషనరేట్‌కు విశిష్ట స్థానాన్ని ఆపాదించారని, అంతర్జాతీయ స్థాయిలోసైతం సైబరాబాద్ పోలీసింగ్‌కు గుర్తింపు లభించడమే ఇందుకు నిదర్శనమని తెలిపారు. మాజీ డిజిపి డా. మహేందర్ రెడ్డి 2003 మెట్రోపాలిటన్ చట్టం కింద కమిషనరేట్ ఏర్పాటుతో ఆధునిక పోలీసింగ్‌కు బలమైన పునాది పడిందని గుర్తుచేశారు. ఐటి కేంద్రంగా అభివృద్ధి చెందిన సైబరాబాద్ ప్రాంతం లో పరిశ్రమలతో సమన్వయం, సైబర్ భద్రత బలోపేతం, సాంకేతిక వినియోగం ద్వారా ప్రజాసేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో సైబరాబాద్ పోలీస్ చరిత్ర, ముఖ్య విజయాలు, ప్రాధాన్య కార్యక్రమాలను ప్రతిబింబించే ప్రత్యేక స్లైడ్ షోను ప్రదర్శించగా అనంతరం అతిథులను సన్మానించారు. మొత్తంగా, రెండు దశాబ్దాలకు పైగా సాగిన ప్రయాణంలో సాంకేతికత, సమన్వయం, ప్రజా సేవలను ఆధారంగా చేసుకుని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధునిక పోలీసింగ్‌కు ఒక ప్రమాణంగా నిలుస్తోందని పలువురు అధికారులు అభిప్రాయపడ్డారు.

# బీఆర్ఎస్ గెలుపులో కార్యకర్తల పాత్ర మరువలేనిది

- కారు గుర్తుకు ఓటు వేసిన ప్రతి ఓటర్ కు ప్రత్యేక ధన్యవాదాలు
- గెలుపొందిన కౌన్సిలర్లకు అభినందనలు..
- ఓడిన కౌన్సిలర్ అభ్యర్థులు అధైర్య పడవలసిన అవసరం లేదు..
- గెలిచిన కౌన్సిలర్లు ప్రజాసేవకే ప్రాధాన్యత నివ్వాలి..
- రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పీటిసి ఉప్పల వెంకటేష్



**ఆమనగల్ ఫిబ్రవరి13(జనంసాక్షి):** ఆమనగల్ మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తీవ్రంగా శ్రమిం చారని,వారి పాత్ర వెలకట్టలేనిదని రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి జెడ్పీటిసి ఉప్పల వెంకటేష్ అన్నారు. శుక్రవారం వెలువడిన మున్సిపల్ ఫలితాలపై తమ అభిప్రాయాన్ని పంచుకున్నారు. 15 స్థానాలకు గాను 8 స్థానాలను గెలుచుకున్నామని,మిగతా స్థానాలలో గట్టి పోటీ ఇచ్చి పార్టీ సత్తాను చాటామని తెలిపారు.గెలుపొందిన కౌన్సిలర్లు ప్రజా సేవలో తరించాలని,ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల పక్షాన నిలవాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు.ఓడిన కౌన్సిలర్ అభ్యర్థులు అధైర్య పడవలసిన అవసరం లేదని,పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు.మున్సిపాలిటీలో తిరుగులేని శక్తిగా బీఆర్ఎస్ పార్టీ ఉందని విషయం ఎన్నికల ద్వారా తేటతెల్లమైందని,రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఎన్నికల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరు నా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.



# తండాలకు మట్టి రోడ్డు నిర్మించిన సర్పంచ్ దేవి

**జిల్లేడు చౌదరి గూడ (జనంసాక్షి):** చింతకుంట తండా గ్రామ సర్పంచ్ దేవి తాండవాసుని వెళ్లడానికి ఇబ్బందిగా ఉండటంతో మట్టి రోడ్లు నిర్మిస్తున్నారు జిమ్ల తాండ నుంచి చెగిరెడ్డి ఘనపూర్ చింతకుంట తండా వరకు దాదాపుగా రెండు కిలోమీటర్ల వరకు మట్టి రోడ్డు నిర్మించారు సర్పంచ్ చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యాద య్య సర్పంచ్ భర్త రామ్ చరణ్ స్థానికులు పాల్గొన్నారు.

# అమ్మ పోలేపల్లి ఎల్లమ్మ తల్లి చల్లగా చూడమ్మా

- కన్నుల పండుగగా షిడే కార్యక్రమం
- లక్షలాదిగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్న భక్తులు



**బొంరాస్ పేట, దుద్యాల (జనంసాక్షి):** వికారా బాద్ జిల్లా దుద్యాల మండలం పోలేపల్లి గ్రామం లో వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బ్రహ్మోత్స వాలలో(జాతర) భాగంగా శుక్రవారం అమ్మవా రిని దర్శించుకునేందుకు తెలంగాణ రాష్ట్రంతో పాటు మహారాష్ట్ర,కర్ణాటక రాష్ట్రాల నుండి లక్షలా దిగా భక్తులు తరలివచ్చారు.ఇంటి దైవమైన పోలేపల్లి ఎల్లమ్మ తల్లికి భక్తులు బోనం, కోడిపుం జు,కల్లుతో సాకా పట్టి చల్లగా చూడమ్మా ఎల్లమ్మ తల్లి అంటూ మొక్కులు చెల్లించుకున్నారు.

**కన్నుల పండుగగా షిడే కార్యక్రమం**

ఎల్లమ్మ తల్లి జాతరలో భాగంగా శుక్రవారం సాయ ంత్రం 5 గంటలకు షిడే కార్యక్రమంలో భాగంగా అమ్మవారిని తొట్టెలలో ఉంచి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు. లక్షలాదిగా హాజరైన భక్తులు అమ్మవారి షిడేపై గవ్వల బండార్ చల్లారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కొడంగల్ సీఐ శ్రీధర్ రెడ్డి, దుద్యాల, బొంరాస్ పేట ఎస్సైలు శ్రీశైలం, బాల వెంకటరమణ, ఏఎస్ఐలు ,కానిస్టేబుళ్లు బందోబస్తు నిర్వహించారు.ఎల్లమ్మ తల్లిని పలువురు ప్రముఖులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఆమనగల్ గడ్డపై విజయ దుందుభి మోగించిన బీఆర్ఎస్

- 15 వార్డులకు గాను 8 వార్డులను కైవసం చేసుకున్న బీఆర్ఎస్..
- బిజెపి 6స్థానాలు,ఒక్క స్థానంతో సరిపెట్టుకున్న కాంగ్రెస్..
- గులాబీ వికాసంతో ఆనందోత్సవంలో బీఆర్ఎస్ శ్రేణులు..



**ఆమనగల్ ఫిబ్రవరి 13 (జనంసాక్షి):** ఆమనగల్ మున్సిపాలిటీ ఎన్నికల్లో 15 వార్డులకు గాను 8 వార్డులను బీఆర్ఎస్ పార్టీ గెలుపొంది చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకోబోతుంది.ఆమనగల్ పట్టణ ప్రజలు వినూత్నంగా అధికార కాంగ్రెస్ పార్టీ,గత మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలిచిన బిజెపి కంచుకోటను బద్దలు కొట్టి,బీఆర్ఎస్ పార్టీకి మెజారిటీ స్థానాలను కట్టబెట్టారు.ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ 8 స్థానాల్లో,బిజెపి అభ్యర్థులు 6 స్థానాల్లో,కాంగ్రెస్ అభ్యర్థి ఒకే ఒక్క స్థానంలో గెలుపొందారు.ఆమనగల్ మున్సిపాలిటీ చైర్మన్ పీఠానికి కావలసిన మెజారిటీ 8,స్థానాలు దక్కించుకోవడంతో బీఆర్ఎస్ చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకోబోతుంది.

# మున్సిపల్ పోరులో కాంగ్రెస్ జైత్రయాత్ర

- ప్రజా గెలుపు అని ప్రకటించిన మహ్మద్ జావేద్
- అభివృద్ధికి పట్టం.. కుయుక్తులకు చరమగీతం
- కాంగ్రెస్ విజయంతో విపక్షాలకు చెక్
- ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ ప్రభంజనం
- మున్సిపల్ ఫలితాలపై పీసీసీ సభ్యుడు జావేద్ స్పందన



**ఖమ్మం టౌన్ (జనంసాక్షి):** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయకేతనం ఎగురవేయడంపై పీసీసీ సభ్యుడు మహ్మద్ జావేద్ హర్షం వ్యక్తం చేశారు. ఈ గెలుపు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు ప్రజలు ఇచ్చిన తిరుగులేని తీర్పు అని ఆయన అభివర్ణించారు. శుక్రవారం స్థానిక మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆయన, ఎన్నికల ఫలితాలపై తన విశ్లేషణను పంచుకున్నారు.సంక్షేమ పథకాలకే ఓటరు పట్ట ంరాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వినూత్న సం క్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఇంటికి చేరువయ్యాయని జావేద్ పేర్కొన్నారు. "ప్రజా ప్రభుత్వ విధానాలను ప్రజలు మనస్ఫూర్తి గా ఆదరించారు. అందుకే ఈ ఎన్నికల్లో కాం గ్రెస్ అభ్యర్థులకు బ్రహ్మరథం పట్టారు," అని ఆయన అన్నారు. గెలుపొందిన వార్డు సభ్యులకు అభినందనలు తెలుపుతూ, ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

**విపక్షాల కుట్రలు సాగవు**

ప్రతిపక్షాలు ఎన్ని కుయుక్తులు పన్నినా, ప్రజలు మాత్రం అభివృద్ధి మరియు వాస్తవాల వైపే నిలి చారని జావేద్ స్పష్టం చేశారు. అనవసర ఆరో పణలు, విమర్శలు పక్కన పెట్టి, ఇప్పటికైనా ప్రతిపక్ష నేతలు రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన సూచించారు.

**కార్పొరేషన్ ఎన్నికల్లోనూ ఇదే జోరు**

వచ్చే కార్పొరేషన్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ గాలి రాష్ట్ర వ్యాప్తంగా వీస్తోందని, రాబోయే రోజుల్లో పార్టీ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.

# జగద్గిరిగుట్ట డివిజన్ ప్రజలకు ధన్యవాదాలు

## తెలిపిన కార్పొరేటర్ కొలుకుల జగన్



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి (జనంసాక్షి):** జిహెచ్ఎంసి కార్పొరేటర్ పదవీకాలం ఈనెల 10వ తేదీతో ముగియడంతో శుక్రవారం జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ ముఖ్య నాయకులతో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు దఫాలుగా తనను కార్పొరేటర్ గా ఎన్నుకున్న డివిజన్ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. డివిజన్ అభివృద్ధి కోసం తాను శాయశక్తుల కృషి చేశానని తెలిపారు. డివిజన్ ప్రజల అండదండలతో తాను భవిష్యత్తులో డివిజన్ అభివృద్ధి కోసం అవకాశం వస్తే తప్పకుండా మరింత అభివృద్ధి పరచడానికి కృషి చేస్తానన్నారు. తన రాజకీయ భవిష్యత్తు స్థానిక ప్రజల ప్రజల చేతులలోనే ఉందని ప్రజాసేవకు తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమం లో డివిజన్ బి.ఆర్.ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.